కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 20, మే 2024 | 8 పేజీలు

# సైబర్ నేరాగాళ్లపై జాగ్రత్త వహించాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు వివరాలను, ఓటిపి వివరాలను ఇతరులకు చెప్పవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ ముహాజన్ సూచించారు. అన్‌లైన్ కస్టమర్ కేర్ సెర్చ్ చేయవద్దని ప్రజలు ఎవరైన సైబర్‌నేరానికి గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని అన్నారు. వారం రోజుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా లో కొన్ని సైబర్ నేరాలు జరిగాయని అన్నారు.

2లో...

## గెజిటెడ్ హోదా కోసం

# ఎదురు చూపులు



- వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారుల ఏళ్ల తరబడి నిరీక్షణ
- పిఆర్సీలో 146 జిఓ ద్వారా మల్టి జోన్ గెజిటెడ్ పోస్టుగా ఆమోదం
- నూతన ప్రభుత్వం స్పందించి రాష్ట్ర డైరెక్టర్‌కు లేఖ
- పశువైద్య శాఖ నుండి కదలని గెజిటెడ్ స్టేటస్ ఫైల్
- న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నపం

2లో..



While inviting the kind attention of the Government to the ref.1st & 2nd cited, I submit to inform that the Telangana Non-Gazetted Veterinarians Association (TNGVA), Hyderabad, vide ref.1st & 2nd cited have submitted the representations to the Government with a request to accord Gazette status to the post of Veterinary Livestock Officer.

The TNGVA, Hyderabad has submitted the following points for kind consideration.

i. Veterinary Livestock Officer will perform Technical and extension services in the district levels. The VLO will also coordinate with higher Officers in implementation of Schemes like Grounding of Milch animals & Sheep, enrollment of beneficiaries, Insurance services and motivate the farming community

ii. Some of the Cadres in other line department who are having less pay scale VLO are holding Gazetted Status as detailed below

Scanned by CamScanner

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : పశువైద్య పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించక పోవడంపై మనోవేదన చెందుతున్నారు. నూతనంగా 2020 పిఆర్సీలో 146 జిఓ ద్వారా మల్టిజోన్ పోస్టుగా ఆమోదం పొందినటువంటి వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, వీరు అర్హులేనని గతంలో పశువైద్య, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్, పశువైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి, మంత్రి వర్యులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే లేఖ అందజేశారు. కానీ గత ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోవడంతో నూతన ప్రభుత్వం ఏర్పడిన పిదప సంఘ నాయకులు మార్చి 2న మంత్రి వర్యులు సీతక్క దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మంత్రి సిఎస్‌కు లేఖ రాసింది. దీంతో సిఎస్ పశు వైద్యశాఖ కార్యదర్శికి గెజిటెడ్ స్టేటస్ ఫైల్‌ను వెంటనే పున: పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించింది.



2లో..

## అనుమతులు లేకుండా

# రాత్రి మట్టి తవ్వకాలు

## ప్రభుత్వ ఆదాయానికి గండి

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలో ప్రకృతి వనరుల విధ్వంసం యధేచ్ఛగా కొనసాగుతోంది. ఒక వైపు మానేరులో ఇసుక.. మరోకవైపు చెరువులలో మట్టి అక్రమార్కులకు వరంగా మారింది. మండలంలోని అనేక గ్రామాలలోని చెరువుల నుండి జేసిబి యంత్రాలను ఉపయోగించి అక్రమార్కులు మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు. గత పది రోజులుగా మండలంలోని కొమిర గ్రామంలో గల కొత్త చెరువు నుండి ఇష్ట రాజ్యంగా చెరువులో మట్టిని తవ్వి రాత్రి వేళలో తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అత్యధిక లోతులో జేసిబి యంత్రాలతో తవ్వుతూ మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తున్నారు.

## సారు మళ్ళీ మీరే..

# వీసీగా రావాలి..

- మూడేళ్లు అభివృద్ధి పథంలో కొనసాగిన శాతవాహన యూనివర్సిటీ
- యూనివర్సిటీ పునఃనిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించిన వీసీ
- 12బి హోదాతో యూనివర్సిటీకి యూజీసీ గుర్తింపు
- 149 మంది సిబ్బంది కుటుంబాల్లో వెలుగులు నింపిన వీసీ
- రేపటితో ముగియనున్న వీసీ సంకసాల మల్లేష్ పదవీ కాలం



2లో..

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త : మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం.. మంచితనానికి మారుపేరు.. సహాయం అంటే నేనున్న అంటూ స్పందించే హృదయం ఆయన సొంతం.. నిజాయితీ, పారదర్శకతతో పాటు అవినీతి మచ్చ లేకుండా కొనసాగుతున్న వ్యక్తిత్వం ఆయనది.. వృత్తినే దైవంగా భావించే వ్యక్తి.. ఆయన ఉన్నా చోట పదిమందికి మేలు జరుగుతుందనే నమ్మకం... ఇంతకీ ఆ వ్యక్తి ఎవరని అనుకుంటున్నారా.. ఆయన మరెవరో కాదు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (వీసీ) ప్రొఫెసర్ సంకసాల మల్లేష్. అసలు ఎందుకు ఇప్పుడు ఈ విషయం అనుకుంటున్నారేమో.. వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ మల్లేష్ బాధ్యతలు చేపట్టి మూడేళ్ళ పూర్తయింది.

# వరి ధాన్యం చివరి గింజ వరకు వేగవంతంగా కొనుగోలు చేయాలి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలంలో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్లు వెంటనే కొనుగోలు పూర్తి చేయాలని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 2 రుణమాఫీ చేస్తానని చెప్పడం, వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇస్తానని చెప్పారు. రైతులకు, కౌలు రైతులకు ఇస్తానన్న రూ. 15వేలు రైతు భరోసా కూడా వెంటనే అమలు చేయాలని బిజెపి పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నేరవేర్చాలని పేర్కొన్నారు. లేదంటే రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి



నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమిరిశెట్టి గంగయ్య, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బొంగోని అశోక్ గౌడ్, బిజెపి నాయకులు కళ్యాణం అనిల్, అన్నేమల్ల మోహన్ బాబు, బోటుకు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతాజ్ఞాన యజ్ఞ ముగింపు ఉత్సవం



**కోరుట్ల, ప్రభాతవార్త:**

పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో ఈ నెల 1వ తేదీ నుండి గీతా సత్సంగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీలమంతుల ఛత్రపతి 76వ గీతా జ్ఞాన యజ్ఞ సమాపనోత్సవాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జగిత్యాల జిల్లా సంఘాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్ వక్తగా ఉభయ తెలుగు రాష్ట్రాల అఖిలాంధ్ర సాధుపరిషత్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వరానంద స్వామి విచ్చేశారు. డాక్టర్ భీమనాతిని శంకర్ మాట్లాడుతూ శ్రీమద్భగవద్గీత సకల మానవాలికి శ్రీ క్రిష్ణ భగవానుడు అందించిన మహత్తర గ్రంథం అని ప్రపంచలో లిపి ఉన్న సుమారు 250 భాషలలోకి అనువదించిన ఏకైక గ్రంథం భగవద్దీగ అని అన్నారు. దీని ఆధ్యాయనం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. హిందూధర్మ పరిరక్షణలో భగవద్గీతకు అత్యంత ప్రాముఖ్యత ఉన్నదని, ధార్మిక మార్గదర్శకత్వం చూపిస్తుందని గీతాలోని సందేశాలు ధర్మం, కర్మ, భక్తి, జ్ఞానం వంటి అంశాలపై ఉన్నటువంటి సారాంశం, సిద్దాంతాలు హిందూ ధర్మానికి ఒక ధార్మిక మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని అన్నారు. అనంతరం పద్దెనిమిది రోజులుగా భగవద్గీత జ్ఞాన యజ్ఞం చేసిన ఛత్రపతిని ఘనంగా సన్మానించారు. గీతా పఠనం, భగవన్మారణ సంకీర్తనలతో ప్రాంగణం మారు మ్రోగింది. సుమారు 500 మందికి నిర్వాహకులు ప్రశంస పత్రాలు అందజేశారు. 2000 మందికి నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాసత్సంగ్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, ఆధ్యాత్మిక సామాజిక వేత్త మంచాల జగన్, త్రిశక్తి దేవాలయం అధ్యక్షులు కట్కం గణేష్, గౌరవాధ్యక్షులు కట్ట నార్హా యణ, అడ్వాల ప్రభాకర్, కోటగిరి పరమేశ్వర్, జనార్దన్, భూమానందం, పవన్, సత్యనారాయణ, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**- బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జ్ డా. చెన్నమనేని వికాస్**

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

రైతు సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కట్లకుంట్ల గ్రామంలో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆరుగాలం పండించిన పంట వర్షానికి తడిచి ముద్దాయ్యిందన్నారు. వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని మ్యాచర్ వచ్చి రోజులు గడుస్తున్న కొనుగోలు చేయడం లేదని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. తరుగు పేరుతో కోతలు పెడుతూ, రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతు భరోసా క్వింటాల్‌కు రూ. 500 బోనస్, 2 లక్షల రుణామాఫీ అని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ వైఫాల్యం అని అన్నారు. ప్రభుత్వం



వెంటనే రైతులను ఆదుకోకపోతే పార్టీ కార్యకర్తలు, నాయకులతో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వరిధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, దశరథరెడ్డి, ఎస్ఎన్ రెడ్డి, మండల బీజేపీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకుడు పెద్ది మల్లారెడ్డి లు డిమాండ్ చేశారు. మండలంలో వివిధ గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని బిజెపి నేతలు పరిశీలించి అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో ఆదిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వరి ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతు మద్దతు ధరకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. సిఎం కి ఓట్ల మీద ఉన్న పట్టింపు రైతుల పట్ల లేకపోవడం బాధకరమని అన్నారు. అంతేకాకుండా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, మహిళల అకౌంట్ లోకి 2500 రూపాయలను జమ చేయాలని, లేనట్లయితే రైతులు, మహిళలతో కలిసి ఉద్యమాలు చేపట్టవలసి వస్తుందని వారు హెచ్చరించారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి... చికిత్స పొందుతూ మృతి

**కమలాపూర్, ప్రభాత వార్త:**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన కమలాపూర్ మండలంలో చోటుచేసుకుంది. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన నాగపూరి మధు కుమార్(38) గత నెల 24 వ తేదిన మర్రిపల్లి గూడెంలో బోనాల పండుగకు వెళ్ళి తిరిగి ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా ట్రాక్టర్ ను నడపడం ద్వారా బైక్ ను ఢీకొట్టింది. దీంతో మధు కుమార్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం హన్మకొండ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా మెరుగైనా చికిత్స కోసం అక్కడి నుండే హైదరాబాద్ కు తీసుకెళ్ళారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కొడుకు, కూతురు కలరు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఆదివారం ఉదయం జమ్మికుంట – బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ల మధ్యన గుర్తు తెలియని వ్యక్తి (40) ఏదో గుర్తు తెలియని ఎగువ రైలు కింద పడి మృతి చెందాడు. మృతుని ఒంటి పైన నలుపు రంగు నైట్ ప్యాంటు, నీలి వర్ణం ఫుల్ షర్ట్ ఉందని తెలిపారు. ఎడమ చేయి దండ రెక్క కింద ఒక పుట్టుమచ్చ కలదు. నలుపు రంగు వెంట్రుకలు, పిల్లి గడ్డం కలిగి ఉన్నాడు. చామన ఛాయ దేహం కలదు, ఇతని వద్ద అడ్రస్ ఆధారాలు ఏమి లేవని, మంచిర్యాల ఎస్ఐ ఉత్తర్వు ప్రకారం ఈ కేసును హెడ్ కానిస్టేబుల్ కెంసారం సంపత్ మంచిర్యాల దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచినట్లు, ఆచూకి తెలిపిన వారు ఈ ఫోన్ నెంబర్లకు 8328512176, 9490871784 సమాచారం అందించాలని తెలిపారు.

## గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలల్లో దరఖాస్తులకు ఆహ్వానం

**-- అంబాల ప్రభు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



గిరిజన గురుకుల సొసైటి ఆధ్వర్యంలోని మహిళల ఫైన్ ఆర్ట్స్ అకాడమీ (సిరిసిల్ల) లో బిఏ ఆనర్స్ ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియల్ డిజైన్, ఫోటోగ్రఫీ డిజిటల్ ఇమేజింగ్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినులు ఈనెల 10 నుంచి 30 వరకు సిరిసిల్ల కళాశాలలో దరఖాస్తులు అందజేయవచ్చునని అన్నారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం సంవత్సరానికి లక్షల రూపాయల ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం, మౌళిక సదుపాయాలు, కాలేజీ యూనిఫాం, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పరామర్శ

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో జొనకంటి వేణుగోపాల్ అల్లుడు సృజన్ మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ ఆదివారం పరామర్శించారు. సృజన్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దుబాయిలో మోసాల ముఠా ఉచ్చులో చిక్కిన జగిత్యాల వాసి

## ట్రావెల్ బ్యాన్ బాధితుడికి అండగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## సహాయార్థం ఇండియన్ కాన్సులేట్‌కు వైర్లెస్ మెస్సేజ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉపాధి కోసం దుబాయి వెళ్లిన రాజేష్ అనే వ్యక్తి అక్కడి బ్యాంక్ మోసాలకు పాల్పడే ముఠా ఉచ్చులో చిక్కి పోలీసులు స్వంత గ్రామానికి రాకుండా (ట్రావెల్ బ్యాన్) ప్రయాణ నిషేదం విధించగా కుటుంబం ఆందోళన చెందుతోంది.ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చి ఎలాగైనా రక్షించాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు.ఈ విషయాన్ని జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఓ) దృష్టికి తీసుకెళ్లారు.అలాగే తగిన సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా దుబాయిలోని ఇండియన్ కాన్సులేట్ ఢిల్లీలో గల విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయానికి ఈనెల 18న వైర్ లెస్ మెస్సేజ్ పంపించి రాజేష్ కుటుంబానికి జీవన్‌రెడ్డి అండగా నిలిచారు.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం..జగిత్యాల పట్టణం కటికెవాడకు చెందిన గొల్లపల్లి రాజేష్(39) అనే యువకుడు బతుకుదెరువు కోసం గత డిసెంబర్‌లో ఆజాద్ వీసాపై దుబాయికి వెళ్లాడు.ఎంప్లాయిమెంట్ వీసా ఉన్నప్పటికీ,సరైన ఉద్యోగం లేక ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా ఒక ముఠా మోసపూరిత మాటలు నమ్మి అక్కడ కేసులో ఇరుక్కుపోయారని తెలిపారు.బ్యాంకుల ద్వారా అప్పు తీసుకుని ఏదైనా బిజినెస్ చేయొచ్చని ఒక ముఠా రాజేష్‌ను నమ్మించి అతనితో 6 బ్యాంకుల్లో ఖాతాలను తీయించి డెబిట్ కార్డులు,చెక్ బుక్కులు తీసుకున్నారని తెలిపారు.అయితే రాజేష్ బ్యాంకు ఖాతాలు అనుమానస్పదంగా ఉన్నాయని దర్యాప్తు కోసం దుబాయిలోని ఆల్ బరసహ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు.కేసు దర్యాప్తు పూర్తయ్యే వరకు దుబాయి దాటి వెళ్లకుండా రాజేష్‌పై ట్రావెల్ బ్యాన్ విధించారని కుటుంబ సభ్యులు వివరించారు.దుబాయిలో బ్యాంకు మోసాల ముఠా ఉచ్చులో చిక్కిన రాజేష్‌ను రక్షించాలని అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూనే రక్షించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు.

# పాఠశాలలు తెరిచే లోపు పదోన్నతులు ప్రక్రియ పూర్తి చేయాలి

## ఎస్టీయు డిమాండ్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల పదోన్నతులకు అడ్డంకులు తొలగినందున వెంటనే నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ వేసవి సెలవులు ముగిసే లోపే పూర్తి చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టీయు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష,ప్రదాన కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక ఎస్టీయు భవన్‌లో జిల్లా కార్యవర్గ ద్వితీయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయుల పదోన్నతుల లేకపోవడంతో ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారన్నారు.గత సంవత్సరం నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసి బదిలీ అయి రిలీవ్ కానీ ఉపాధ్యాయులను వెంటనేవారికి కేటాయించిన స్థానాలకు పంపాలన్నారు.పండిత పిఈటి పోస్టులు ఆప్ గ్రేడ్ చేయాలని,జీవో 317 బాదితులకు న్యాయం చేయాలని కోరారు.ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్‌ను నియమించి పాఠశాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనుల వేగవంతాన్ని తమ సంఘం హర్షిస్తుందని పాఠశాల తెరిచేలోపు ఆయా పనులన్నీ పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అయిదు పెండింగ్ డిఎలు జీపిఎఫ్ పార్ట్ ఫైనల్,లోన్ పెండింగ్ బిల్లు,మెడికల్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు విద్యామణికృష్ణ, తాటిపర్తి దశరథ్‌రెడ్డి, గుండెల నరేష్, మేకల ప్రవీణ్, బండి శ్రీనివాస్, తిరుపతిరెడ్డి,తదితరులు తదితరులు ఉన్నారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వానికి రైతుల చేత శిక్ష తప్పదు

## - బిజెపి నేత



**జమ్మికుంట, ప్రభాత వార్త:** రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి మాయమాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎలాంటి కోతలు లేకుండా పండిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేసి క్వింటాళ్ కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి రైతులకు ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి లేదని, ఉంటే కొనుగోలుకు ముందే అధికారులతో సమీక్ష జరిపే వాడని సంపత్ రావు ఆరోపించారు. దొంగలు పడ్డాక ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందంగా వరి ధాన్యం కొనుగోలు చివరి దశకు వచ్చే సమయంలో రేవంత్ రెడ్డి సమీక్ష పేరిట రైతులను మభ్య పెట్టడానికి చూస్తున్నాడని చురకలంటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, కోర రవీందర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్ప మధు యాదవ్, కొమ్ము అశోక్, ఇటుకాల స్వరూప, కొండ్లే నాగేష్, రావుల శ్రీనివాస్, మోడం రాజు, ముకుంద సుధాకర్, వేముల జగన్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, సృజన, శ్రీకేశ స్వరూప, ఆవంచ వెంకటేష్, నాగపూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమానికి రూ.10 వేలు అందజేత



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం గుట్ట ప్రక్కన శివనగర్ కాలనీలో ఉన్న శివగాయత్రి అనాథ పిల్లల వృద్దుల ఆశ్రమం నకు పలువురు దాతలు రూ.10 వేలు విరాళం ఇచ్చినట్లు ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివ శంకర్ తెలిపారు.బెంగుళూర్‌లో ఉద్యోగం చేసే జగిత్యాలలోని చిలుకవాడకు చెందిన తిప్పర్తి కృష్ణసాగర్ ప్రణవి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా 5 వేలు నగదు అందజేశారు.అలాగే కోరుట్లలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన కళాశాల ఉద్యోగస్తుడు క్యాతం వెంకటయ్య లక్ష్మి దంపతులు 5 వేలు నగదు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఆంజనేయులు, రాధ, అశోక్, చక్రవర్తి, సందీప్‌కుమార్, నవ్యశ్రీ, తిరుపల్లి రోజా, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలకు ఆశ్రమ నిర్వహణ కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బాపురెడ్డి, సత్తయ్య, బాలె శంకర్, సుదర్శన్, గౌరి శంకర్, ప్రసాద్, చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు. ఎవరైనా దాతలు ఆర్థికంగా సహాయం చేయాలనుకుంటే 9573610777 నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.

# గల్ఫ్‌లో ప్రభుత్వ విప్



**భీమారం,ప్రభాతవార్త :** గత శాసనసభ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ గల్ఫ్ కార్మికుల కుటుంబాలు నా గెలుపులో కీలకపాత్ర పోషించిన గల్ఫ్ బిడ్డలకు కృతజ్ఞత తెలుపాలని దుబాయి వెళ్లిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. దుబాయిలోని ఆల్ అయిన్ ప్రాంతంలో డ్యూటీలో ఉండగా ప్రమాదవశాత్తు మృతి చెందిన భీమారం మండలం మెత్కురావుపేట గ్రామానికి చెందిన గణేష్ భూమల్ల (25) కంపెనీకి వెళ్లి క్యాంపు బాస్ విజయ్‌ని కలిసి గణేష్ అకాల మరణ కారణాలను అడిగి తెలుసుకున్నారు.సదరు మృతుడి రూమ్‌కి వెళ్లి అతని బెడ్ చూసి బాధతో కలత చెందారు.అనంతరం క్యాంపు బాస్ విజయ్‌ను తీసుకొని సదరు పోలీస్ స్టేషన్‌కి వెళ్లి రిపోర్ట్ త్వరగా ఇప్పించాలని అధికారులను కోరారు.ఈ కేసును ఫాలో ఆఫ్ చేస్తున్న జిడబ్ల్యుఎసి యూఎఈ ఉపాద్యాక్షుడు మల్లేష్ కోరేపును విజయ్,కంపెనీ ఎచ్ఆర్ టీమ్‌తో యధావిధిగా కమ్యూనికేషన్ చేసి త్వరగా బాడీ పంపే ఏర్పాట్లు చేయాలని కోరారు.దుబాయి నుండి దాదాపు 200 కిలో మీటర్లు ప్రయాణం చేసి స్వయంగా పరిస్థితి తెలుసుకొని బాడీ త్వరగా ఇంటికి వస్తుంది మీరు అధైర్య పడవద్దు అని గణేష్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి ధైర్యం చెప్పారు.అలాగే మీడియా మిత్రులకు కాల్‌చేసి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎసి యూఎఈ అధ్యక్షుడు రవి కటుకం,రుద్రంగి మండల అధ్యక్షుడు బొల్లి కుమార్,మోతె బాబు,నరేష్ బుక,గగన్ ఆకుల,రాజు తదితరులు ఉన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



**ఇల్లంతకుంట, మే 19, ప్రభాతవార్త :** ఇల్లంతకుంట మండలంలో వెల్జిపురం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని గ్రామస్తులు ఆదివారం రోజున తమ డిమాండ్ ప్రకటించారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు తమ తడిసిన ధాన్యం వద్ద పోగై తమ ధాన్యాన్ని త్వరితగతిన ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసినా కొనుగోలులో జాప్యం జరగడం వల్ల అకాల వర్షాలు కురియడంతో తమ ధాన్యం తడిసిపోయిందని తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని కొన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు పూర్తికాక పోవడంతో రైతులు అకాల వర్షాల పట్ల బెంబేలెత్తిపోతున్నారు. త్వరితగతిన కొనుగోలు చేయాలని మండల రైతులు కొనుగోలు సెంటర్ల నిర్వహకులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజెపి మాజీ కార్యదర్శి దేశెట్టి శ్రీనివాస్ రైతులు బట్టి మోహన్ చిట్యాల శ్రీనివాస్ వంగపల్లి భూపతి రెడ్డి మూల నరసింహారెడ్డి కముటం వజ్రవ్వ దేశెట్టి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా మొదలైన వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని శ్రీమదన వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.అందులో భాగంగా ఆదివారం కొట్నం ఎదురుకొళ్లు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక వేద పండితులు శ్రీమాన్ శ్రీ నంబి వేణు గోపాల ఆచార్య కౌశిక,సమస్త నంబి పరివారం, భక్తులు, మాతలు, అర్చక బృందం, పాల్గొన్నారు.



## పేదలకు ఆపన్నహస్తం అందిస్తున్న సేవా సింహాలు

**- ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన మల్టిపుల్ కన్వెన్షన్ సమావేశాన్ని లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబు రావు ప్రారంభించి, మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సేవాస సంస్థగా గత 107 ఏండ్లుగా పేరొందిన లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా తెలంగదాణ మల్లిపుల్ ప్రాంతంలో విస్తరించిన 8 లయన్ జిల్లాల సౌజన్యాలతో దాదాపు 25వేల మంది నిస్వార్ధ్య సేవాసింహాలు అనేక సమాజహిత సేవలను అందించడం హర్షదాయకమని అన్నారు.

# చెరువుకట్టపై ప్రమాదకరంగా మూలమలుపు

**- రోడ్డు ఎక్కిన ముళ్లపొదలు - పట్టించుకోని అధికారులు**





**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్నారం గ్రామ చెరువు కట్టపై గల ప్రధాన రహదారికి ఇరువైపుల ముళ్లపొదలు రోడ్డుపైకి ఎక్కడంతో పాటు చెరువుకట్టపై ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా ఉండడంతో మూలమలుపువద్ద పలు ప్రమాధాలు జరుగుతున్న సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులు పట్టించుకోవడం లేదని పలుగ్రామాల ప్రజాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్నారం నుండి రంగపేట వైపుగా వెళ్లి గ్రామానికి వాహనాలలో ప్రజలు వెళ్తూఉంటారు. అన్నారం గ్రామ చెరువుకట్టపై మత్తడి నుండి కట్ట చివరి భాగం వరకు రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు రోడ్డుపైకి రావడంతో వాహనదారులు రాకపోకలు ముళ్లపొదల కారణంగా పలు ప్రమాదాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులకు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూలమలుపు వద్ద ఇరువైపుల చెట్లు ముళ్లపొదలు రోడ్డు ఎక్కడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాధాలు జరిగి ఇటీవల రంగపేట గ్రామానికి చెందిన యువకుడు బైక్‌పైనుండి పడి తీవ్రగాయాలయ్యాయని, ఇప్పటికైన అధికారులు స్పందించి చెరువుకట్టపై ఉన్న చెట్టు ముళ్లపొదలను ప్రమాధకరంగా ఉన్న మూలమలుపు వద్ధ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పలు గ్రామాల వాహనదారులు, ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- 25ఏళ్ల అనంతరం పాఠశాలలో కలయిక**

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్ది గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులందరు 25ఏళ్ల తర్వాత పాఠశాల ఆవరణలో కలయిక ఎంతో ఆనందాన్ని తెచ్చిందన్నారు. విదార్థులందరు ఒకరిని మరొకరు పలకరించుకొని ఆలింగనం చేసుకుంటూ కష్టసుఖాలను పంచుకుంటూ, చదువుకున్న రోజుల్లో పాఠశాలలో చేసిన చిలిపి చేష్టలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆనాటి ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఆటపాటలతో నృత్యాలు చేస్తూ కేరింతల మధ్య



పూర్వ విద్యార్థులు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, శ్రీహరి, హనుమంతరావు, రాజాసింగ్, పూర్వ విద్యార్థులు 45మంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 17 గ్రామాల్లో సత్తా చాటాలి

**రేకొండలో జరిగిన మండల బీజేపీ విస్తృతస్థాయి సమావేశం**

**పార్టీ అభివృద్ధికి కష్టపడిన కార్యకర్తలకు పార్టీ గుర్తింపు ఇస్తుంది**

**బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఈ నెల 13వ తేదీన జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం చిగురుమామిడి మండలంలో శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం రోజున రేకొండ గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల బీజేపీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో బీజేపీ పార్టీకి ఎక్కువ ఓట్లు రావడానికి కృషి చేసిన అదే స్ఫూర్తిని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో సత్తా చాటాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు. ఒక్క మతం తప్ప బీజేపీ పార్టీని అన్ని వర్గాల వారు ఆదరిస్తున్నారని, మరోసారి మోదీని ప్రధానమంత్రిగా చూడాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని, రైతుల కోసం ప్రకటించిన 2లక్షల రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, ఆగష్టు నెల వరకు అంటూ కాలయాపన చేయడం వెనక మర్మం ఏమిటో స్పష్టం చేయాలన్నారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న అకాల వడగళ్ళ వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదే



విధంగా క్వింటాలు వరి ధాన్యానికి ప్రకటించిన 500 రూపాయల బోనస్‌ను కూడా రైతులకు అందించాలని భారతీయ జనతా పార్టీ డిమాండు చేస్తుందని రాంగోపాల్‌రెడ్డి అన్నారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల్లో కృషి చేసిన నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ గుజ్జ శ్రీనివాస్, రాంగోపాల్‌రెడ్డి, మండల ఎన్నికల కోఆర్డినేటర్ అమరగాని ప్రదీప్ గార్లను మండలశాఖ శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, పడాల శ్రీనివాస్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నాయకులు గందె చిరంజీవి, భీమర లక్ష్మణ్, పోలోజు వెంకటేశ్వర్లు, గొల్లపల్లి సదాచారి, బొమ్మగాని మధుసూదన్, గునకుల మధుసూదన్‌రెడ్డి, తులాయిల వెంకటేశ్వర్లు, దొంత కరుణాకర్, బొల్లి రమేష్, సాయి, జంగ శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొంకటి లక్ష్మన్, కలవల సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ వార్త**

## అందుబాటులోకి పచ్చిరొట్ట ఎరువులు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల రైతులకు వానాకాలం కు గాను పచ్చిరొట్ట ఎరువులు అయిన జీలుగ విత్తనాలు ప్రస్తుతం డిసిఎంఎస్ సెంటర్ ఓదెల గ్రామ చెరువుకట్ట నందు 167 బస్తాలు అందుబాటులో ఉన్నాయని, తర్వాత రెండు, మూడు రోజులలో కనగర్తి ఆగ్రోస్, డిసిఎంఎస్ పోత్కపల్లి కి వచ్చును. ఒక బస్తా పూర్తి ధర రూ. 2790, సబ్సిడీ 1674 రూపాయలు, రైతు చెల్లించవలసిన మొత్తం రూపాయలు 1116 కావాల్సిన రైతులు మీ పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకోని ఓదెల చెరువు కట్ట డిసిఎంఎస్ నందు సంప్రదించగలరని, 30 కేజీల బస్తా 2.20 ఎకరాలు కు సరిపోవునని, పచ్చి రొట్టే ఎరువుల వలన భూమి సారవంతం పెరుగుతుందని వ్యవసాయ అధికారి నాగార్జున తెలిపారు.

## శాస్త్రీయ పద్ధతిలో తేనేటీగల పెంపకం పై జిల్లా స్థాయి అవగాహన



**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో ఆదివారం డిఎస్‌పి నాగేంద్ర చారి సారథ్యంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేనేటీగల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. డిస్టిక్ట్ లెవెల్ సెమినార్ ఆన్ సైంటిఫిక్ బి కీపింగ్ శాస్త్రీయ పద్ధతిలో తేనేటీగల పెంపకం పై జిల్లా స్థాయి శిక్షణ లో ఇందిరా రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్, రామచంద్రయ్య మిత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి, రామచంద్రయ్యలు మాట్లాడుతూ... రైతులకు తేనేటీగల పెంపకం పై అవగాహన కల్పించడం ద్వారా తేనేటీగల వల్ల ఉపాధీ కల్పించవచ్చునని, వాటి ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. ఒక ఎకరానికి నాలుగు తేనేటీగల బాక్స్‌లను పెంపకం చేయవచ్చునని, ఒక నెలలో ఒక బాక్స్ లను పెంపకం చేయవచ్చుని, ఒక నెలలో ఒక బాక్స్ ద్వారా రెండు కిలోల తేనే తీయవచ్చు అని, యువతకు మంచి లాభదాయకమని తెలిపారు. తేనేటీగల పెంపకం పై ఆసక్తి ఉన్న వారు ఇంద్రారెడ్డి 9866094472, రామచంద్రయ్య 9849041119 నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

## మంగపేట గ్రామవాసికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ, వాణిజ్య విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, మాజీ వైస్ ఛాన్సలర్, సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కేరళ (సీయూకె), లేట్ ప్రొఫెసర్ హశ్రీచ్ వెంకటేశ్వర్లు, ప్రొఫొసర్ జాస్టి రవికుమార్, ప్రొటెం సూపర్‌వైజర్ పర్యవేక్షణలో ఇవాల్యుయేషన్ ఆఫ్ ఇన్సి ట్యూషనల్ ఫైనాన్స్ ఫర్ అగ్రికల్చర్ ఇన్ తెలంగాదణ స్టేట్- ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ విభాగం వారు ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం, మంగపేట గ్రామానికి చెందిన పూదరి ప్రభాకర్ ఎస్/వో ఓదెలుకి డాక్టరేట్ ప్రధానం చేశారు. గ్రామీణ, వ్యవసాయ కుటుంబ నేపథ్యంలో వచ్చిన పూదరి ప్రభాకర్ చిన్నతనం నుండే విద్యలో ప్రతిభ చూపిస్తూ ప్రాథమిక విద్యను మంగపేట ప్రభుత్వం పాఠశాలలో, కాకతీయ యూనివర్సిటీ నుండి ఉన్నత విద్యలో డబల్ పీజీ ఎంబిఎ, ఎం.సీఓఎం పూర్తిచేసి, రెండింటి లో యూజిసి ఎన్ఈటి టిఎస్- ఎస్ఈటి సాధంచడం తో పాటుగా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, 12 నేషనల్ ఇంటర్నేషనల్ ఆర్టికల్స్ని ప్రచురణ చేసాడు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, బందుమిత్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

కుల గణన చేపట్టిన తర్వాతే స్తానిక సంస్థలు ఎన్నికలను నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ అన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 48 శాతానికి పెంచుతామన్న హామీ నెరవేర్చాలని కుల గణన చేపట్టి బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు



చేయాలని,లేదంటే ఎన్నికలను అడ్డుకుంటామని కులగణనపై ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు.బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే సర్పంచ్,ఎంపిటిసి,జెడ్పిటిసి,ఎన్నికలు జరపాలని 13 బిసి సంఘాల,30 కుల సంఘాల డిమాండ్ చేశాయి.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం పెంచాలని 13 బిసి సంఘాలు, 30 కుల సంఘాలు,డిమాండ్ చేశాయి.ఈ కార్యక్రమంలో సంయుక్త రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య,బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి సంక్షేమ సంఘం యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్,బిసి సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ నియామకం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



గొల్లపల్లి మండల దమ్మన్నపేట,ఆత్మకూర్ శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం ఆలయ కమిటీఆ నియామకం జూన్ 1వ తేది నుండి జాతర ఆంజనేయ స్వామి పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా దమ్మన్నపేట,ఆత్మకూర్ శ్రీ భక్త ఆంజనేయ దేవాలయం శాశ్వత గౌరవ అధ్యక్షుడు మిల్కూరి చెంద్రయ్య అధ్యక్షతన నూతన ఆలయ కమిటీ నియమించారు.ఆలయ కమిటీ చైర్మన్‌గా బొలిశెట్టి నరేష్,వైస్ చైర్మన్ గుండ స్వామి,రేగుంట బాపయ్య,ప్రదాన కార్యదర్శి కురుమల్ల రాజయ్య,కోశాధికారి రాజురాజేంధర్,సహాయ కార్యదర్శి మిట్ట కిష్టయ్య,సహాయ కార్యదర్శి కురుమల్ల శంకరయ్య,కార్యవర్గ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిబికె క్రికెట్ కప్ విజేత దమ్మన్నపేట

### రన్నర్‌గా నిలిచిన లక్ష్మిపూర్

### మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ సాగర్

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

మండలంలోని భీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో భీంరాజ్‌పల్లి బొమ్మన కుమార్ క్రికెట్ టోర్నమెంట్ (బిబికె) రెండవ రోజు ఆదివారం నిర్వాహకులు బొమ్మెన కుమార్ ప్రారంభించారు.కీ.శే కంది లక్ష్మి నర్సమ్మ, నారాయణ, బొమ్మెన వెంకమ్మ,బుచ్చయ్య జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ బొమ్మెన కుమార్ నిర్వహించారు.రెండు రోజుల పాటు సాగిన ఆటల్లో భీమ్‌రాజ్‌పల్లి లక్ష్మిపూర్ దమ్మన్నపేట పాల్గొన్నాయి.ఆదివారం ఉదయం జరిగిన సెమి ఫైనల్ మ్యాచ్‌లో భీంరాజ్‌పల్లిపై లక్ష్మిపూర్ జట్టు విజయం సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నిలిచింది.సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో లక్ష్మిపూర్,దమ్మన్నపేట జట్లు తలపడగా దమ్మన్నపేట జట్టు విన్నర్‌గా నిలిచింది.లక్ష్మిపూర్ జట్టు రన్నర్‌గా నిలువగా సాగర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు.విన్నర్‌గా నిలిచిన లక్ష్మిపూర్ జట్టుకు బీమ్‌రాజ్‌పల్లి బొమ్మెన కుమార్ క్రికెట్ టోర్నమెంట్ (బిబికె) కప్పు ట్రోపిని స్పాన్సర్ బొమ్మన కుమార్,ముక్తామని,నరేంధర్ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మన నరేంధర్,చౌటపల్లి తిరుపతి,బొమ్మన వెంకటేషం,కంది స్వామి,సింగారపు లచ్చయ్య,మహేష్‌సాగర్,సామల రవి,రాయలింగు,కంది వెంకటేశం,కంది సత్యనారాయణ,చింతల రవీంధర్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ తీగ తెగి పడి గడ్డికి అంటుకున్న మంటలు

### మంటలార్పిన స్థానికులు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



పొలం నుండి ట్రాక్టర్‌పై గేదెలకు ఇంటికి గడ్డిని తీసుకువస్తుండగా విద్యుత్ లూజ్ వైరు తెగి ఆదివారం మంటల అంటుకోగా స్థానికులు మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది.మండలంలోని రాఘవపట్నంకు చెందిన శ్రీపతుల శంకరయ్యకు ఇంటిపక్కనే డైరీ ఫాం ఉండగా గడ్డిని ట్రాక్టర్‌లో తీసుకువస్తుండగా సర్వీస్ వైరు తెగి మంటలు వ్యాపించాయి.డ్రైవర్ వెంటనే గడ్డి కట్టలను ట్రాక్టర్ నుండి కూలగొట్టాడు. దాంతో ట్రాక్టర్‌కు ప్రమాదం తప్పగా స్థానికులు మంటలను ఆర్పి వేశారు. తమ ఇండ్ల వద్ద విద్యుత్ స్తంబాలు వేయకపోవడంతో అర కిలో మీటర్ దూరం నుండి సర్వీస్ వైరును కట్టెలకు కట్టుకొని తీసుకుంటున్నాం. తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ విషయమై విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని బాధితుడు పేర్కొన్నాడు.

## అక్రమ సరఫరా

### రేషన్ బియ్యం పట్టివేత

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలో కోట సంతోష్ బీర్‌పూర్ గ్రామానికి చెందిన యువకుడు 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్టోరేజ్ చేసి తరలించడానికి సిద్దంగా ఉన్న 14 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎస్సై గౌతమ్ పవర్ పట్టుకొని బీర్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఇందులో ఎఎస్సై గజేంధర్ కానిస్టేబుల్ ముత్తయ్య వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ అంబారిపేట గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంబర్‌పేట గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆదివారి ఉచిత వైద్య శిబిరాన్ని రెడ్ క్రాస్ వైద్యుడు కృష్ణతేజ,సుమారు 70 వృద్దులకు,వికలాంగులకు,పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మొబైల్ మెడికేర్ యూనిట్ సభ్యులు,ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ప్రకృతి వైద్యులు సంపతి ఐలయ్య హఠాన్మరణం

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన సంపతి ఐలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజున స్వర్గస్తులయ్యారు.కాగా వారు తరతరాలుగా వస్తున్న ప్రకృతి వైద్యాన్ని ఔపోసన పట్టి తన హస్త వాసితో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఎందరికో ఉచితంగా వైద్యం చేసి గ్రామీణ ప్రజలకు సుపరిచితులయ్యారు.ఈయన మరణం చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు తీరని లోటు.ఆయన చేసిన సేవను ఎప్పటికీ మరవలేమని,నతమ హృదయాలలో ఎల్లప్పుడూ నిలిచి ఉంటారని,ఐలయ్య లేని లోటు తీర్చలేనిదని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

## అన్నమయ్య సంగీత నృత్య ఉత్సవాల్లో హంసిని ప్రతిభ

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*




తాళ్లపాక అన్నమాచార్య 116వ జయంతిని పురస్కరించుకొని తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన అన్నమయ్య సంగీత నృత్యోత్సవాల్లో కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల హంసిని రెడ్డి ప్రతిభను కనబరిచింది.చేతిలో దీపాలతో రింగును బ్యాలెన్స్ చేస్తూ బిందెపై హంసిని చేసిన నృత్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.హంసిని నాట్య ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ప్రత్యేక మెమోంటో అందించి అభినందించారు.గతంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాలలో హంసిని జగిత్యాల జిల్లా బెస్ట్ డాన్సర్‌గా అవార్డును పొందింది.కార్యక్రమంలో అన్నమయ్య వంశీయులు తాళ్లపాక హరి నారాయణచార్యులు,తిరుపతి డిప్యూటీ మేయర్,టిటిడి బోర్డు సభ్యులు,పురప్రముఖులు,నృత్య ఆచార్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఎదురెదురుగా డీకొన్న వ్యాన్ ట్రక్కు ఒకరు మృతి

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*

కొడిమ్యాల మండల పూడూర్ గ్రామంలో జాతీయ రహదారిపై గ బ్రిడ్జి మీద ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం జగిత్యాల వైపు నుంచి కరీంగనర్ వైపు వెళ్తున్న ట్రక్కు కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్తున్న పాల వ్యాన్ ఎదురెదురుగా డీకొట్టడంతో ఒకరు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ప్రమాదంలో రెండు వాహనాలు క్యాబిన్ పూర్తిగా నుజ్జు నుజ్జు కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయ కలిగింది.స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ మళ్లించి ప్రమాదానికి గురైన వాహనాలను క్రేన్‌ల సహాయంలో తొలగించారు.



# కళ పగటివేషానికి పనికొస్తుంది

*ఇల్లంతకుంట, మే 19, ప్రభాతవార్త :*



కళ తనకు అన్నం పెడుతుంది. గతంలో వేసిన యక్షగాన వేషాలే పగటివేషం వేసి భిక్షాటనకు ఉపయోగపడుతుందని కళాకారుడు సుధాకర్ తెలిపారు. వరంగల్‌కు చెందిన ఇతను రోజుకో గ్రామంలో ఆంజనేయుని వేషం వేస్తూ హనుమాన్ పాత్ర పాటలు పాడుకుంటూ భిక్షాటన చేస్తుంటాడు. ఇల్లంతకుంటలో ఆదివారం రోజున భిక్షాటన చేస్తూ ప్రభాతవార్త కంటపడ్డాడు. ఆయన వివరాలను కదిలించింది. తాము గతంలో యక్షగాన నాటకాలు ఆడే వారమని ఇప్పుడు ఆ నాటకాలకు ఆదరణ లేకుండా పోయిందని ఆంజనేయస్వామి పగటివేషంలో ఉన్న సుధాకర్ తన ఆవేదన వెలిబుచ్చాడు. ఆంజనేయస్వామి వేషం వేస్తూ రోజుకో గ్రామంలో ఇళ్లల్లో దుకాణంలలో అడుక్కుంటూ వేములవాడ కొండగట్టు ప్రాంతాలకు వెళతానని తెలిపాడు. తమ తోటి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

# నిజాయితీ చాటుకున్న బస్ కండక్టర్



*రామగిరి-ప్రభాతవార్త*

బస్సులో మరిచిపోయిన పదివేల నగదుతో పాటు బంగారు ఆభరణాలు ప్రయాణికురాలికి అప్పగించి తమ నిజాయితీని చంద్రమౌళి అనే కండక్టర్ నిరూపించుకున్నాడు. వివరాలకు వెళితే మంథని పట్టణానికి చెందిన రామగిరి మండలం ఆదివారంపేటకు వెళ్తున్న రాణి అనే ప్రయాణికురాలు పెద్దపల్లి వెళ్ళే బస్సులో తమ పర్సులో పదివేల నగదుతో పాటు విలువైన వస్తువులు మరిచిపోయి బస్సు దిగి వెళ్ళిపోతుంది, ఈ క్రమంలో సీటు కింద పడిపోయిన పర్సును గమనించిన బస్సు కండక్టర్ చంద్రమౌళి పర్సులోని ఆధార్ కార్డు ఆధారంగా ఆమె వద్దకు వెళ్ళి ఆ ప్రయాణికురాలికి అందజేశారు. దీంతో ఆ ప్రయాణికురాలి కుటుంబ సభ్యులు బస్ కండక్టర్ కు మరియు డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. నిజాయితీ చాటుకున్న చంద్రమౌళిని డిపో మేనేజర్ రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ ఏంజిల్ వారిని అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 2001 - 2002 పదవ తరగతిలో బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అలాగే విద్య నేర్పిన గురువులందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, మల్లారెడ్డి, స్వర్ణలత, పుష్పలీల, క్యాదాసి సారయ్య, మహ్మద్ ఖాలీక్, విద్యార్థులు కొల్లూరి సురేష్, కారంగుల శ్రీనివాస్, గుండేటి మధు, పరిష శ్రీనివాస్, తోట నరేష్, మామిడి కుమార్, కొయ్యడ ప్రవీణ్, తుంగని తిరుపతి, తుంగాని శ్రీనివాస్, తోట సంతోష్, గ్యారవేణి రమేష్, గంట లక్ష్మణ్, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

*జూలపల్లి,ప్రభాతవార్త :*

జూలపల్లి మండలంలో జీలుగు విత్తనాలు సబ్సిడీలో అందుబాటులో కలవు. జీలుగు 30 కేజీలు 1116 రూపాయలు 30 కేజీ విత్తనాలు రెండున్నర ఎకరాల (2.20) సరిపోతుంది. జీలుగును పూత దశలో భూమిలో దున్నినట్లయితే కలుపు సమస్య తగ్గుతుంది. చౌడు తగ్గించుకోవచ్చు పంట దిగుబడి పెరుగుతుంది. దుక్కిలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎకరానికి 50 కేజీలను వేస్తే జీలుగా బాగా కుళ్ళుతుంది. కావలసినవారు. జూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విత్తనాలు అందుబాటులో కలవు. కావలసిన పత్రాలు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వగలరు.

# కల్లూర్ మోడల్ స్కూల్ విద్యార్థినికి సన్మానం



*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*

మండలంలోని కల్లూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని జెమ్ ఆశ్విత 10 జిపిఎ సాధించినందకు కోరుట్ల అలయన్స్ క్లబ్ వారు సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థినికి సన్మాన పత్రం, మేమొంటో శాలువతో సినారె కళా భవన్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు అలై డి. బాల గంగాధర శాస్త్రి, ఇంటర్నేషనల్ సలహాదారుడు అలై కటుకం రాజేంద్ర ప్రసాద్, జిగిత్యాల జిల్లా గవర్నర్ అలై కటుకం సురేంధర్, జిగిత్యాల జిల్లా ఉప గవర్నర్ కైలాస నాగేశ్వర్ రావు, క్లబ్ అధ్యక్షుడు గోనె శ్రీహరి, సెక్రెటరీ కట్కం మల్లికార్జున్, అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యం వికటించి వృద్ధురాలి మృతి

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో భూపతి కనకవ్వ(60)అనే వృద్ధురాలికి ఆర్ఎంపీ వైద్యం వికటించి మృతిచెందినట్లు ఆదివారం గ్రామస్థులు తెలిపారు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన భూపతి కనకవ్వకు 15రోజుల క్రితం జ్వరం రావడంతో ఇదే గ్రామానికి చెందిన మహిళ ఆర్ఎంపీ మమత వృద్ధురాలకి వైధ్యసేవలు అందించారు. దీంతో ఆర్ఎంపీ అందించిన వైద్యం వికటించడంతో



వృద్ధురాలకి పరిస్థితి విషమించింది. దీంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో 12రోజులపాటు అక్కడి వైద్యులు వైధ్యం అందించగా వృద్ధురాలి పరిస్థితి విషమించిందని చెప్పడంతో కుటుంబ సభ్యులు రెండురోజుల క్రితం స్వగ్రామానికి తీసుకువచ్చారు. ఆదివారం వృద్ధురాలు కనకవ్వ మృతిచెందినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్ఎంపీ మమతపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ఆర్ఎంపీలు అర్హత లేకున్న క్లినిక్‌లు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, తప్పుడు ధృవపత్రాలతో ఆర్ఎంపీలుగా కొనసాగుతున్న వారిపై అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అనిత ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం



*ఓదెల, ప్రభాత వార్త:*

ఆదివారం స్థానిక సాయిలీల హాల్ లో అనిత ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం 1994 - 95 పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. అనిత ఉన్నత విద్యాలయంలో చదివిన విద్యార్థులు తమ స్నేహితులతో ఎక్కడో పెరిగి ఎక్కడో పుట్టి ఒకే పాఠశాలలో చదివి జీవితంలో వివిధ రంగాలలో వివిధ శాఖలలో స్థిరపడి వాళ్ళ యొక్క చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలను సుమారు 30 సంవత్సరాలు తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వాళ్ళ తీపి, చేదు జ్ఞాపకాలను పంచుకోని ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యలు వెంకట రెడ్డి, అధ్యాపకులు దేవానంద్, అశోక్, హరినాథ్ శర్మ, రాధాకృష్ణ అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# రైతులకు అందుబాటులో పచ్చి రొట్ట ఎరువులు

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండల రైతులకు రొట్టె ఎరువులు జిలుగ విత్తనాల ప్రస్తుతం ప్రథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి నాగార్జున ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 167 బస్తాలు అందుబాటులో ఉన్నాయి. తర్వాత రెండు, మూడు రోజులలో కాల్వశ్రీరాంపూర్ అగ్రోస్, డిసిఎంఎస్, పెగడపల్లి అగ్రోస్ నందు లభిస్తాయి. ఆయన తెలిపారు. ఒక బస్తా పూర్తి ధర 2790 రూపాయలు, సబ్సిడి 1674 రూపాయలు, రైతు చెల్లించవలసిన మొతనంతం 1116 రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. కావలసిన రైతులు మీ పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సంప్రదించగలరు. 30 కేజీలు బస్తా 2.20 ఎకరాలుకు సరిపోతుందన్నారు.

# తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు



*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు మండలం ర్యాకల్దేవ్‌పల్లి గ్రామానికి చెందిన బొడిగ కొమురయ్యగౌడ్(60) అనే గీతా కార్మికుడు నిన్న సాయంత్రం (శనివారం)వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా కాలుజారి కింద పడడం జరిగింది. గమనించిన తోటి కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు. కొమురయ్యగౌడ్‌కు తలకు, నడుము భాగంలో బలమైన గాయాలు తలిగాయని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. నిరుపేద గీత కార్మికుడైన కొమురయ్యగౌడ్‌కు ప్రభుత్వం వెంటనే ఎక్స్గ్రేషియా, తక్షణ సహాయం అందించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# ఎలిగేడు మాజీ ఉపసర్పంచి మృతి

## - మృతిని కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచి చెలిందల చంద్రశేఖర్‌యాదవ్(50) ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమతమయ్యాడు. ఆదివారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



తీరి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశాడు. మాజీ ప్రజాప్రతినిధులు అభిమానులు స్నేహితులు, గ్రామస్థులు పాల్గొని చివరి వీడ్కోలు తెలిపారు.

# మంటలు చెలరేగి ఈత వనం దగ్ధం





**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:** మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామ శివారులో గల గుండ్లల్ల అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఈత వనం దగ్ధం. సమాచారం తెలుసుకున్న గౌడ సభ్యులు స్వయంగా మంటలను ఆర్పివేశారు. సుమారుగా 1500లకు పైగా ఈత చెట్లు కాలిపోయినట్లు గౌడ సంఘసభ్యులు తెలిపారు. ఆర్థికంగా ఉపాధి కోల్పోయిన మాకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం

**తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్**




**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లాల అసోసియేషన్ ప్రతినిధులు పెన్షనర్ల వివిధ సమస్యలను శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శేషాద్రి,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహల దృష్టికి తెచ్చినట్లు తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులకు పెన్షనర్లకు నాలుగు డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని,జూలై తర్వాత మరో డిఎ కూడా కలిస్తే 5 అవుతాయని,అయితే ప్రభుత్వం తొలుత ఒక డిఎ ఇచ్చేందుకు సానుకూలత వ్యక్తం చేసిందని,ఆర్థిక పరమైన అంశాలు ఆర్థికేతర అంశాలను పరిశీలించి ఆర్థికేతర అంశాలను వెంటనే పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.పెండింగ్ డిఎలు,మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్లుల సత్వర పరిష్కారం,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు,పిఆర్సీ ఆలస్యం అయితే మధ్యంతర భృతి పెంచడం తదితర అంశాలపై చర్చించామన్నారు.అన్ని విషయాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని,ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాయులు వి.ప్రకాష్ రావు,ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.అశోక్‌రావు, సత్యనారాయణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బ శివానందం, కార్యదర్శి గంటేడి రాజమోహన్, కోశాధికారి ఎన్.లక్ష్మినారాయణ, ఉపాధ్యాక్షుడు ఎండి సైఫోద్దిన్, మేట్‌పల్లి అధ్యక్షుడు గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎండి యాకూబ్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, జిల్లా మండలాల సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

# ఆగ్రహం వ్యక్తం చేసిన సత్తక్కపల్లె గ్రామస్థులు



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలం సత్తక్కపల్లె గ్రామంలో రెండు రోజులుగా గ్రామస్తులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అంటుతాయన్న ఉద్దేశ్యంతో రైతులు చెట్ల కొమ్మలను తొలగించడానికి సిద్ధం అయ్యారు. గ్రామంలోని మైక్ ద్వారా ఉదయం ఎనిమిది నుండి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చాటింపు వేయడంతో విద్యుత్ అధికారులు ఒక గంట ముందే విద్యుత్ తీసివేయడంతో రైతులు, గ్రామస్తులు చెట్ల కొమ్మలను నరికి క్రమంలో ఉన్నారు. అదే గ్రామానికి చెందిన రాజేష్ విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి ఎనిమిది గంటలకు తీయాల్సిన కరెంట్ ఎందుకు ఒక గంట ముందు తీసారని లైన్‌మెన్‌ను ప్రశ్నించాడు. దీంతో రాజేష్ విద్యుత్ ఉన్నత స్థాయి అధికారులకు లైన్‌మెన్‌పై ఫిర్యాదు చేయంతో ఉన్నత స్థాయి అధికారులు స్పందించి లైన్‌మెన్‌పై మండిపడ్డారు. దీంతో లైన్‌మెన్ గ్రామస్తులకు, రైతులకు చెట్ల నరికే పని ఇప్పుడే మొదలు పెట్టవద్దని విషయం తెలిపగా పని ఎందుకు మొదలు పెట్టవద్దు అని రైతులు, గ్రామస్థులు ఎదురు ప్రశ్నించారు. లైన్‌మెన్ జరిగిన విషయం గ్రామస్తులతో తెలువడంతో ఆగ్రహించిన రైతులు, గ్రామస్తులు రాజేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులపై మండి పడ్డారు. విషయం తెలుసుకున్న రాజేష్ పోలీస్ ఉన్నతాధికారులను ఆశ్రయించాడు. రాజేష్ పోలీస్‌లను ఆశ్రయించడంతో గ్రామస్తులు ఆగ్రహంతో ఉండిపోయారు. పోలీసులు ఆదివారం రాజేష్‌ను తీసుకొని సత్తక్కపల్లి గ్రామానికి రాగానే గ్రామస్తులు ఒక్కసారిగా పోలీస్ వాహనంపై ఎగపడ్డారు. కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడడంతో పాటు సీఐ డౌన్ డౌన్ అంటూ గ్రామస్తులు నినాదాలు చేశారు. దీంతో సీఐ కల్పించుకొని గ్రామస్తులతో మాట్లాడి రాజేష్‌తో గ్రామస్తులకు క్షమాపణ చెప్పించాడు. దీంతో గ్రామస్తులు శాంతించారు. ఈ సంఘటన గ్రామాలలో చర్చనీయంశంగా మారింది.

# మూఢనమ్మకాలతో ప్రాణాలను పోగోట్టుకోవద్దు

**- దొంగ బాబాలని ప్రజలు నమ్మవద్దు - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజలు మూఢనమ్మకాలతో ప్రాణాలను పోగోట్టుకోవద్దని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ సూచించారు.తంగళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మహిళ హత్య వివరాలను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రియంక మానసిక ఆరోగ్యం బాగలేక తల్లి దండ్రులు కూతురుని హత్య చేసినట్లు తెలిపారు.చెప్పాల నర్సయ్య విచారించగా కూతురు గత 7 సంత్సరాలుగా మానసిక వ్యాధితో బాధపడుతుడగా ప్రియాంకను అనేక ఆసుపత్రులు,దేవాలయ చుట్ట తిరిగి చాలా డబ్బులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. కొంత వరకు వ్యాధి నయం కావడంతో 2020లో కూతురికి వివాహం చేయడం జరిగిందని అన్నారు. కరీంనగర్‌లో సప్తగిరి కాలనిలో బతుకు దేరువుకోరకు వెళ్లడం జరిగిందని అన్నారు.ప్రియాంక కు 13నెలల కుమారుడు ఉన్నాడని అన్నారు. గత నెల రోజులుగా కాలనిలో చుట్టు ప్రక్కల వారిని దూషించటం, గొడవలు పడడం జరుగుతుందని భర్త వృద్ధి తెలిపడం జరిగిందని అన్నారు.భర్తను కోడుకును కూడా కొట్టడం జరుగుతుందని అన్నారు. ప్రియాంక అరోగ్యం గతంల మానసిక వ్యాధి సోకడం జరిగిందని దేవాలయలు,బాబాలను, వైద్యులను కలువడం జరిగిందని అయిన వ్యాధి తగ్గక లేదని అన్నారు. ఈ నెల 14 న ప్రియాంకను ఇంటిలోని సూలుదారంతో పేని త్రాడు తీసుకొని దానితో ఉరివేసి చంపడం జరిగిందని తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. పోలీసులు త్రాడును స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మంత్రగాళ్లను నమ్మవద్దని, మోసపోవద్ద అని అన్నారు. వైద్యులను మాత్రమే సంప్రదించాలని అన్నారు. అవగాహన రహిత్యంతో దొంగ బాబాలని సంప్రదించ వద్దని ప్రజలకు ఎస్పి విజ్ఞప్తి చేశారు. పట్టణాలలో గ్రామాలలో అనుమానస్పదంగా ఏవరైన కనిపించిన ఏద్దైన సంఘటన జరిగిన వెంటనే డయల్ 100 కి లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి కోరారు.ఈ సమావేశంలో సిరిసిల్ల రూరల్ ఇంచార్జి సిఐ ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్,ఎస్ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మల్యాలలో శ్రీమఠం ఆంజనేయ స్వామి ఆలయంలో వార్షికోత్సవాలు



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంలోని శ్రీ మఠం ఆంజనేయ స్వామి ఆలయంలో నేటి నుండి 25వ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు గురుస్వామి మిట్టపల్లి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రోటి గూడ శ్రీహరి మౌన స్వామి ప్రత్యేక పర్యవేక్షణలో వార్షికోత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సోమవారం రోజు శ్రీ ఆంజనేయ స్వామివారికి మన్యుసూక్త, పంచసూక్తములతో పంచామృత అభిషేకాలు, చందన లేపనం, నూతన వస్త్రాలంకరణ, ధూప, దీప నైవేద్యాలు మంగళహారతి వంటి విశేష కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఇప్పటికే హనుమాన్ పెద్ద జయంతి ని పురస్కరించుకొని ఆలయం ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టిన భక్తులతో నగర సంకీర్తనలు హనుమాన్ చాలీసా కార్యక్రమాలను కూడా ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు ఈనెల 21 మంగళవారం ఆలయం 25 వ వార్షిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు హనుమాన్ దీక్ష స్వాములు దాతల ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేస్తున్నట్లు భక్తులు కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## వైభవంగా నృసింహ స్వామికి పల్లవోత్సవం



**ధర్మపురి,ప్రభాతవార్త :** నృసింహ నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ఆదివారం స్వామివారికి పల్లవోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఉదయం వేళలో స్వామివారికి అర్చకులు,వేద పండితులు వేదమంత్రోత్సవాలతో అభిషేకం నిర్వహించారు. అలాగే ప్రత్యేక పూజలు,నవ హారతులు,తదితర కార్యక్రమాల్ని నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారికి, అమ్మవారికి వివిధ పండ్ల రసాలతో అభిషేకం నిర్వహిస్తూ పల్లవోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ శ్రీనివాస్, అర్చకులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు



**బోయినిపల్లి, ప్రభాత వార్త:** ప్రముఖ కమ్యూనిస్ట్ సిపిఎం పార్టీ వ్యవస్థాపక నిర్మాత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్ట్ గాంధీగా పేరుగాంచిన పుచ్చలపల్లి సుందరయ్య ఆదివారం వర్ధంతి వేడుకలు బోయినిపల్లి మండల కేంద్రంలో మండల సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ గాంధీగా పేరుగాంచిన సుందరయ్య తెలుగు నాటక కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడని, ఈ దేశంలో కుల వ్యవస్థను గట్టిగా వ్యతిరేకించిన వ్యక్తి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడుసార్లు ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం పని చేసి ప్రజలకు ఎంతో దగ్గరగా ఉంటూ సేవలందించి తన వారసత్వంగా వచ్చిన భూమి దాదాపు 100 ఎకరాలకు పైగా అట్టడుగు వర్గాల ప్రజలకు దానం చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, హమాలీ సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి శంకర్, హమాలీ సంఘం అధ్యక్షులు లచ్చన్న, భవన నిర్మాణ రంగం అధ్యక్షులు ఎడపల్లి బాబు, రాజలింగం, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు పోత్తూరి నర్సయ్య, దేవయ్య పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతులకు తప్పని తిప్పలు

మల్లాపూర్, ప్రభాతవార్త:

ఆరుగాలం కష్టపడి పండించిన పంటని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్ముకోవడం రైతులకు సవాలుగా మారిందని రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ రైతు తన పండించిన ధాన్యాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమ్మాలంటే కేవలం వారం రోజుల్లో అమ్మేవారని అమ్మిన నాలుగు రోజుల్లో డబ్బులు వచ్చేవని కానీ రేవంత్ సర్కార్ వచ్చాక ఇప్పుడు దానికి విరుద్ధంగా తయారయ్యిందన్నారు. మార్కెట్‌కి ధాన్యం తెచ్చిన ఇరవై రోజుల వరకు కొనుగోలు జరగడం లేదని, హమాలీల కొరత, గన్నీ సంచుల కొరత, లారీల కొరత, ఆ తదుపరి కొనుగోలు జరిగి ఇరవై రోజులైనా ట్యాబులు కొట్టేది లేదని, డబ్బులు పడేది లేదన్నారు. సమస్య ఎక్కడుందని అడుగుదామంటే అధికారులు అందుబాటులో లేరని, నిర్వాహకులని అడిగితే వెంటనే రావాల్సిన ట్రక్ షీట్ రాలేదని సమాధానం ఇస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో వెంటనే ఇచ్చే ట్రక్ షీట్లు ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

## సంజీవరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని సిర్‌పూర్ గ్రామానికి చెందిన మెట్‌పల్లి పూర్వ పంచాయితీ సమితి మాజీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి రాజారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సంజీవరెడ్డి ఆదివారం అనారోగ్యంతో మరణించగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సిర్‌పూర్ గ్రామంలో సంజీవరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. కృష్ణారావు వెంట మాజీ సర్పంచులు నల్ల బాపురెడ్డి, ఆర్. భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకెట నారాయణ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం శేఖర్‌రెడ్డి, సోమ నాగార్జున రెడ్డి, గడ్డం శ్రీధర్‌రెడ్డి, ఎల్లాల నరసారెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త:

పట్టణంలోని సెకండ్ కేవి థర్డ్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించడం వల్ల 20వ తేదీ సోమవారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30 ని॥ల వరకు ప్రకాశం రోడ్, అయిలాపూర్ రోడ్, చిన్న తోటవాడ, గాంధీనగర్, జూనియర్ కాలేజీ గ్రౌండ్ దగ్గర, ఐబీ రోడ్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు సహకరించాలని కోరుట్ల టౌన్ విద్యుత్ ఏఈ సత్యనారాయణ తెలిపారు.

## మేడి ఇద్దయ్యను పరామర్శించిన దైద రవీందర్

కట్టంగూర్, మే 19,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్న సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి ఇద్దయ్యను రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఈమేరకు ఆదివారం ఆయన పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరితో కలిసి మేడి ఇద్దయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా మేడి ఇద్దయ్యకు ప్రమాదం జరిగిన రోజున దైద రవీందర్ అటుగా వెళ్తుండగా తన కారును ఆపి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన విషయం విదితమే. ఇద్దయ్యను పరామర్శించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పందెనపల్లి మాజీ రెఫరెండ్ సర్పంచి గద్దపాటి దానయ్య, నర్సింగ్ దుర్గయ్యగౌడ్, అంతటి గోపాల్‌గౌడ్,అంతటి శ్రీనివాస్, మేడి విజయ్, సతీష్, యూసూఫ్, నక్షత్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా పుచ్చలపల్లి సందరయ్య 39వ వర్ధంతి

హాలియా, ప్రభాతవార్త, మే 19:

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని హాలియా ప్రజా సంఘాల అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుకూన్‌రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ అనగారిన వర్గాల ప్రజలకోసం అనేక పోరాటీగలు, ఉద్యమాలు చేసి, పేదలకు ఎన్నో భూములను దానం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని , అప్పట్లోనే పార్లమెంట్ సభ్యులుగా ఉండి సైకిల్‌పై పార్లమెంట్‌కి వెళ్లిన ప్రజల గొంతుక సుందరయ్య అని కొనియాడారు. నేటి యువతకు అదర్శమైనవ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనమ్మ, సీఐటీయు నాయకులు షేక్ బషీర్; సీపనీఏం మండల కమిటీ సభ్యులు రెబెల్లి వెంకటేశం, భవన నిర్మాణ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యాక్షులు వెంకటయ్య, షేక్ ఖాసీం, కోరేరమేష్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణను పరామర్శించిన సంజయ్‌దాస్‌గౌడ్



చిట్యాలరూరల్, మే 19, ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన బూరుగు సత్యనారాయణగౌడ్ తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడి నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు, బీజేపీ జిల్లా నాయకుడు కూనురు సంజయ్‌దాస్‌గౌడ్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేలు నగదును ఆర్థిక సహాయంను అందజేశారు. పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్నగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్, ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ సభ్యులు పురం ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేశం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఇటిక్యాల ఆగయ్య మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇటిక్యాల రాజుకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు శ్యాగ బాలరాజు, ఆలేటి శ్రీశైలం, నాగాయపల్లి వెంకటేశం, గడిపే సత్యనారాయణ, గడిపే రామచందర్, ఇటికాల కిష్టయ్య, సాగరాములు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గౌడ ఆడబిడ్డలందరూ ప్రతి ఇంటి నుండి బోనాలు చేసి ఎత్తుకోని పోచమ్మ ఆలయానికి బయలుదేరారు. శివసత్తులు, పూనకాలు, నృత్యాలతో, యువకుల కేరింతలతో డప్పుచప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా గౌడన్నలు, గౌడ ఆడబిడ్డలు అందరూ పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అందరిని చల్లంగా చూడమని తల్లిని వేడుకున్నారు. దీనితో మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు, పిల్లలు, పెద్దలు, గౌడ ఆడబిడ్డలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి మైనారిటీ సెల్ కార్యదర్శిగా మహ్మద్ రఫీ నియామకం

మల్లాపూర్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కార్యదర్శిగా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ రఫీని జిల్లా అధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్ నియమించారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నియామక పత్రాన్ని కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అంద జేశారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావులకు మహ్మద్ రఫీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ అండ్ పీఎంపీ కార్యవర్గం నియామకం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణ ఆర్ఎంపీ అండ్ పీఎంపీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా ఆరేళ్ళ రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దొంతుల చిన్నయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిని అధ్యక్ష, కార్యదర్శులను ఆర్ఎంపీ, పీఎంపీ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఎన్నుకోబడిన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కంది చంద్రశేఖర్‌రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు గజంగి రాజమల్లయ్య, జోనల్ జైంట్ సెక్రటరీ పెంట లింబాద్రి, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు బండి శంకర్, మాజీ అధ్యక్షులు హనుమండ్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.